www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను,
9032793832 , 8848667610

Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam

పేజీలు :05 వేల :05


# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తాం





- రాష్ట్రంలోనే నాలుగు కోట్ల మందికి అందజేస్తాం
- ప్రజల హెల్త్ హిస్టరీ నమోదు చేస్తాం
- నాణ్యమైన విద్య ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం
- దుబాయ్ దేశముఖ రెనోవ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభంలో సీఎం రేవంత్

2

## చెరువులో నిర్మాణం జలసమాధి





- బహుళ అంతస్తుల భవనం కూల్చివేత
- డిటోనేటర్లతో భవనాన్ని కూల్చివేసిన అధికారులు

**సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) :** సంగారెడ్డి ఎఫ్ టి ఏ లో నిర్మించిన బహుళ అంతస్తుల భవనం నేలమట్టమైయింది. అధికార యంత్రాంగం అట్టి నిర్మాణాన్ని జల సమాధి చేసింది. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్ షాయిపేట మల్కాపూర్ పెద్ద చెరువు ఎఫ్ టి ఏ ఎల్ లో అక్రమ నిర్మాణాలపై అన్ని పేపర్లో వార్తలు రాయడం జరిగింది. డైలీ వరుస కథనాలపై స్పందించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి విచారణకు ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. నిర్మాణం ఎఫ్ టి ఎల్ లోనే ఉందని తెల్చడంతో కలెక్టర్ ఆదేశాలతో ఇవాళ ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య డిటోనేటర్లు పెట్టి అధికారులు ఆ భవనాన్ని కూల్చి వేయించారు. కాగా బిల్డింగ్ ఇప్పటికే చెరువు నీటిలో మునిగి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. కాగా భారీ నిర్మాణం కావడంతో కూలుతున్న సమయంలో అక్కడ ఉన్న హోంగార్డు గోపాల్ తలకు గాయలు అయ్యాయి అధికారులు వెంటనే అతని ఆసుపత్రికి తరలించారు.

## ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

2



- ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించనున్న మంత్రి పొన్నం
- గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ కౌంటర్ ఏర్పాటు
- ప్రతి బుధ, శుక్రవారాల్లో తెరిచి ఉండనున్న కౌంటర్

## హైడ్రా బాధితులకు అండగా ఉంటాం కేటీఆర్

- హైడ్రా బాధితులకు బీఆర్ఎస్, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందన్న కేటీఆర్
- బాధితులు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి రావాలని సూచన
- లేదంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కలవాలన్న కేటీఆర్



2

## మూసీ ఆక్రమణలపై హైడ్రా చూపు...

### అధికారులతో రంగనాథ్ సమీక్ష

2

- నది పరీవాహక ప్రాంతాల్లో అధికారుల సర్వే
- నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని సీఎం హామీ
- సుమారు 1600 ఇళ్లను గుర్తించిన అధికారులు





# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తాం


హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో పౌరులు అందరికీ హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేసి ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. డిజిటల్ హెల్త్ కార్డుల రూపకల్పనలో ఆరోగ్య రంగంలో పనిచేస్తోన్న స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఉండాలని అభిలషించారు. ప్రఖ్యాత దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ ప్రాంగణంలో రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారితో ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు.రాష్ట్రంలో ఇప్పుడున్నది సంక్షేమాభివృద్ధిని అమలు చేసే ప్రజా ప్రభుత్వమని, ప్రాఫిట్ మేకింగ్ బిజినెస్ ఓరియెంటెడ్ ప్రభుత్వం కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుల ప్రక్రియలో సహకారానికి సంబంధించి సామాజిక బాధ్యత కలిగిన దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ లాంటి సంస్థలతో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం మంత్రికి సూచించారు. క్యాన్సర్ మహమ్మారితో చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, క్యాన్సర్ చికిత్స పేదలకు భారమవుతోందని, రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం గారు అభిప్రాయపడ్డారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ, హాస్పిటల్ సేవల విస్తరణపై యాజమాన్యం తీసుకొచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, అమలుకు ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

# హైడ్రా కూల్చివేతపై సీఎంకు కేంద్రమంత్రి ఘాటు లేఖ



హైదరాబాద్,డెస్క్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) :తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే కట్టడాలు నిర్మించాల్సిందిపోయి.. ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించేందుకు.. సరైన ప్రణాళిక లేకుండా ఏకపక్షంగా ముందుకెళ్తున్నారు. దీనిపై పేద ప్రజలు చేస్తున్న ఆందోళనలను, వారి మనోవేదనను పరిగణనలోకి తీసుకోకుండా.. కేబినెట్ సమావేశంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెట్టడం అన్యాయమన్నారు.హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో జరుపుతున్న కూల్చివేతలపై పునరాలోచన చేయాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుతో ఓ విభాగాన్ని ఏర్పాటుచేసి, పేదలను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. సాధారణంగా.. ప్రభుత్వాలేవైనా నిర్మాణాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటాయి. చరిత్రలో నిలిచిపోయేలా పేదలకు నిలువ నీడ నిచ్చే ఇండ్లు, రోడ్లు, భవనాలు, బ్యారేజీలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు కట్టడం, ప్రజలకు ఉపయోగపడే ఇతర నిర్మాణాలపై దృష్టి సారించి ప్రజలకు మేలుచేసేందుకు ప్రయత్నిస్తాయి. కానీ, రేవంత్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా.. కూల్చివేతల ద్వారా పేరు తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. కనీస ప్లానింగ్ లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీన్ని సాకుగా తీసుకుని కాంగ్రెస్ సర్కార్.. నిర్మాణాత్మక ఆలోచనలు, ప్రజోపయోగ మౌలికవసతుల నిర్మాణానికి డబ్బుల్లేవన్న కారణాలు చూపుతోందన్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండానే, హడావుడి చేసి నిత్యం వార్తల్లో ఉండే లక్ష్యంతో.. అక్రమ కట్టడాల పేరిట ఇండ్లను కూల్చివేసే మార్గాన్ని ఎంచుకుందని దుయ్యబట్టారు. ఈ ప్రక్రియను.. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేపట్టి ఉంటే బాగుండేదని తెలంగాణ ప్రజల అభిప్రాయపడుతున్నారని గుర్తు చేశారు.బాధితుల ఆందోళనలు, మేధావుల ఆలోచనలను పరిగణనలోనికి తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. దీనికి ఓ స్పష్టమైన విధానం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను మేం సమర్థించం కాకపోతే.. వీటిపై చర్యలు తీసుకునే సమయంలో చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ముఖ్యంగా.. పేద, మధ్యతరగతి విషయంలో వీటి ఆధారంగానే పనిచేయాలన్నారు. జి ఎచ్ ఎం సి పరిధిలో ప్రస్తుతం అక్రమ కట్టడాలు అంటున్న ప్రాంతాల్లో వెలసిన ఇండ్లకు ప్రభుత్వం తరపున కోట్ల రూపాయలు ఖర్చుచేసి వేసిన రోడ్లు, వెలిగించిన వీధి లైట్లు, కల్పించిన తాగునీటి వసతులు, డ్రైనేజీ సౌకర్యం, కరెంటు కనెక్షన్లు, కమ్యూనిటీ హాళ్లు, చివరకు జి ఎచ్ ఎం సి తరఫున ఇంటి నెంబరును కేటాయించిన విషయం వాస్తవం కాదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దశాబ్దాలుగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏల ద్వారా సేవలు అందిస్తూ పన్నులు తీసుకుంటున్నప్పుడు అక్రమం అనిపించిందని నిలదీశారు. హఠాత్తుగా అక్రమం అంటే వాళ్లు ఎక్కడకు వెళ్లాలి? పేద, మధ్యతరగతి ప్రజలు ఏమైపోవాలి? పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి, బ్యాంకు రుణాలు తీసుకుని.. ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనుక్కున్నారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అధికారిక అనుమతులు ఉన్న భవనాల్ని కూడా నేలమట్టం చేయటం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి సమగ్ర ప్రణాళిక ఉండాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజాయితీ, పారదర్శకత, మానవత్వం, సామాజిక బాధ్యత, నిర్మాణాత్మక నియమ నిబంధనలు ఉండాలి. మూసీ పరివాహక ప్రాంతంలో 15 వేలకు పైగా పేద, మధ్య తరగతి కుటుంబాలున్నాయి. వారి నివాసాలను హైడ్రా ద్వారా కూల్చేముందు.. వారితో చర్చించాలని కేంద్ర మంత్రి సూచించారు. పాలకులు, అధికారుల అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా ప్లాట్లుగా చేసి మధ్య దళారీల ద్వారా అమ్మారన్నారు. పేదలు జీవితమంతా సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న ఇండ్లను కూల్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ముఖ్యమంత్రిగా తీసుకునే నిర్ణయం.. అందరికీ న్యాయం జరిగేలా ఉండాలని కేంద్ర కిషన్ రెడ్డి ఆకాంక్షించారు..

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు




హైదరాబాద్ , డెస్క్ ,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.

# ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

హైదరాబాద్ , డెస్క్ ,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : ఈ రోజు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించనున్నారు. ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారు. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ఈ ప్రత్యేక ప్రజావాణి కౌంటర్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొననున్నారు. ప్రధానంగా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో ఈ ప్రత్యేక కౌంటర్ తెరిచి ఉంటుంది.

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం కేటీఆర్

హైదరాబాద్ , డెస్క్ ,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : హైడ్రా బాధితులకు తాము అండగా ఉంటామని, ఎవరికైనా ఏమైనా సమస్య వస్తే హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీస్... తెలంగాణ భవన్‌కు రావాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా బాధితులందరికీ తప్పకుండా తమ పార్టీ, తమ పార్టీ న్యాయవిభాగం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. తమ పార్టీ కార్యాలయం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ 12 మధ్యలో ఉంటుందని, బాధితులు అక్కడికి రావొచ్చని సూచించారు. అక్కడ తమ న్యాయవిభాగం సహకారం అందిస్తుందన్నారు. తమకు ఓటు వేసి గెలిపించినందుకు హైదరాబాద్ ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అక్కడకు రాలేని పరిస్థితుల్లో హైదరాబాద్‌లో దాదాపు అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కార్పోరేటర్లే ఉన్నారని, వారి వద్దకు వెళ్లవచ్చన్నారు. న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తామని తెలిపారు. పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే వారు చాలా చిన్న చిన్న వాళ్లేనని అన్నారు. ఆక్రమణల తొలగింపు మంచిదే కానీ... ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వారిని అక్కడి నుంచి పంపించాలని సూచించారు. కోటీశ్వరుల ఆక్రమణలు కూల్చివేస్తే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని... కానీ సామాన్యులు ఇబ్బంది పడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ శాఖ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది నివాసాలు రిజిస్ట్రేషన్ అయిన మూడు రోజులకే కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. అందుకే అన్యాయం జరుగుతున్న వారికి అండగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. తాము పేదల వద్దకు వెళ్లి... బుల్డోజర్లను అడ్డుకుంటామన్నారు. తాము ఆక్రమణలను ప్రోత్సహించడం లేదని, కానీ మానవీయ కోణంలో ఆలోచించాలని సూచిస్తున్నామన్నారు. అయినా, ఆక్రమణలు అన్నీ కాంగ్రెస్ వారివే ఉంటాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఆక్రమణలన్నింటినీ కూలగొట్టాలని ప్రభుత్వం భావిస్తే జీహెచ్ఎంసీ కార్యాలయం నాలా మీదనే ఉందని గుర్తించాలన్నారు. మంత్రులు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆరోపించారు.

# మూసీ ఆక్రమణలపై హైడ్రా చూపు... అధికారులతో రంగనాథ్ సమీక్ష

హైదరాబాద్ , డెస్క్ ,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ నది ఒడ్డున ఆక్రమణలను తొలగించి ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మూసీ సుందరీకరణ పనులలో భాగంగా ఆక్రమణ తొలగింపు బాధ్యతను ప్రభుత్వం హైడ్రాకు అప్పగించింది. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మూసీ రివర్ బెడ్ లో గురువారం తెల్లవారుజాము నుంచే సర్వే చేపట్టారు. అక్రమ నిర్మాణాలకు మార్కింగ్ చేస్తూ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ విషయంపై హైడ్రా చీఫ్ రంగనాథ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలితో భేటీ అయ్యారు. ఆక్రమణల తొలగింపు, నిర్మాణాల కూల్చివేతతో నిర్వాసితులుగా మారబోయే కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు పరిహారం ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం మూసీ రివర్ బెడ్ లో సర్వే జరుపుతున్న అధికారులు నిర్వాసితులకు సాయం అందించేందుకు అవసరమైన వివరాలను కూడా సేకరిస్తున్నారు.నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పునరావాసం కల్పించడంతో పాటు అందించనున్న పరిహారం విషయంలో కలెక్టర్ల సమక్షంలోనే ప్రతి కుటుంబానికి వివరాలను అందించేలా ప్రణాళికలు రూపొందించారు. గోల్కొండ మండల పరిధిలోని ఇబ్రహీంబాగ్, ఆశ్రమ్‌నగర్, పాతబస్తీలోని ఛాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లో హైడ్రా అధికారులు సర్వే నిర్వహించారు.కూల్చబోయే నిర్మాణాలపై మార్క్ చేస్తున్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 12 వేల ఆక్రమణలను గుర్తించినట్లు సమాచారం. వాటన్నింటినీ తొలగించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. నిర్వాసితులకు చట్టప్రకారం పునరావాసం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు... ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పలుచోట్ల పర్యటించి అక్కడి నివాసితులతో మాట్లాడి భరోసా కల్పించారు.

# మెదక్ స్టేడియానికి ఇందిరాగాంధీ పేరెలా కొనసాగిస్తారు



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : మెదక్ స్టేడియానికి ఎలాంటి ఆధారాలు లేకుండా ఇందిరాగాంధీ పేరెలా కొనసాగిస్తారని, వెంటనే శిలాఫలకంపై పేరు తొలగించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీవైఎస్‌వో దామోదర్‌రెడ్డిని కలిసి ఆయన వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. మెదక్ నుంచి ఇందిరాగాంధీ గెలిచి ప్రధాని అయితే ఈ ప్రాంతానికి చేసింది ఏమీలేదన్నారు. అప్పటి మంత్రి కరణం రాంచంద్రరావు విజ్ఞప్తి మేరకు ఎన్టీఆర్ హయాంలో స్టేడియాన్ని మంజూరు చేయించారన్నారు. 2000 సంవత్సరంలో సీఎం నారా చంద్రబాబు హయాంలో స్టేడియాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. అప్పటి నుంచి మెదక్ స్టేడియంగానే కొనసాగుతోందన్నారు. 2018లో ప్రధాని మోదీ సర్కార్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి రూ.5.50 కోట్లను ఖేలో ఇండియా ద్వారా మంజూరు చేసిందన్నారు. అప్పటి రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు లోపల కాంగ్రెస్.. బయట బీఆర్ఎస్‌లా వ్యవహరించి అధికారులను తప్పుతోవ పట్టించారని ఆరోపించారు. వెంటనే శిలాఫలకంపై ఇందిరాగాంధీ పేరు తొలగించి మెదక్ స్టేడియంగా కొనసాగించాలని, లేదా క్రీడలకు స్ఫూర్తి అయిన మేజర్ ధ్యాన్ చంద్, రామచంద్రరావు పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం పరిణీత సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న సింగూరు ప్రాజెక్టు

- ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు
- నిండుకుండలా మారిన సింగూరు ప్రాజెక్ట్
- నీటిని దిగువకు వదులుతున్న అధికారులు




పుల్కల్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు నిండుకుండలా మారింది అట్టి ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ భాగం నుండి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది గురువారం నాడు ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో12.128 క్యూసెక్కుల నీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు 11వ గేటును1.50 మీటర్ల పైకి లేపి దిగువకు.11.446 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు దీంతో ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో అట్టి ప్రాజెక్టును చూసేందుకు ఇతర జిల్లాల నుండి భారీ ఎత్తున పర్యటకులు వస్తున్నారు. దీంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకుల తాకిడి ఎక్కువైంది ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన పర్యాటకులకు పైకి అనుమతి ఇవ్వకపోవడంతో పర్యాటకులు నిరాశకు గురవుతున్నారు ఏది ఏమైనా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో చేపల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి దీంతో అక్కడున్న మత్స్యకారులు చిరు వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న మంజీరా నది లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని ముఖ్యంగా మత్స్యకారులు గొర్రెల కాపరులు పశుకాపరులు మంజీరా నది వైపు వెళ్ళవద్దని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

---

# మండల నాయకుల సమిష్టి కృషితో డంపింగ్ యాడ్ ఏర్పాటు చేయకుండా ప్రతిఘటించాలి

**- మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్**



గుమ్మడిదల,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : మండల పరిధిలోని నల్లవల్లి పంచాయితీ ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ఏర్పాటు చెయ్యకుండా మండల నాయకుల సమిష్టి కృషితో ప్రతిఘటించాలని మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ అన్నారు గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సమిష్టి కృషితో డంపింగ్ యార్డు ఏర్పాటును తిరస్కరించాలని సూచించారు గత 2015 సంవత్సరం నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఉమ్మడి జిన్నారం మండలం తాసిల్దార్ నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ లో స్థల పరిశీలన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికను అందజేశారని అట్టి నివేదికపై పలుమార్లు జెడ్పి సమావేశంలో మా ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకూడదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి గతంలో తీసుకువెళ్లినట్లు తెలిపారు అయినప్పటికీ సమస్య పరిష్కరించకుండా సంబంధిత శాఖ అధికారులను పనులు ప్రారంభించడానికి ప్యారానగర్ పరిసర ప్రాంతాలకు పంపించినట్లు సమాచారం తెలవడంతో నల్లవల్లి ప్యారానగర్ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ దోమడుగు శంకర్ తో పాటు గ్రామాల ప్రజలు వారిపై తిరుగుబాటు చేసి వెనక్కి పంపించామని తెలిపారు దయచేసి ఇట్టి సమస్య రాజకీయాలకు అతీతంగా మండల ప్రజల సమస్యగా పరిగణించి ప్రతి ఒక్కరము సానుకూలంగా స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా ప్రతిఘటించాలని కోరారు.

---

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



పుల్కల్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : పుల్కల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పాఠశాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు జిల్లా కార్యదర్శి కే సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలుగా ఉన్న డీఏ లను పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని పిఆర్సి నివేదికను వెలువరించి సంఘాలకు చర్చలకు పిలిచి 30% ఫిట్మెంట్తో అమలు చేయాలి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధ్యాయుల అడ్జస్ట్మెంట్ ప్రక్రియలో భాగంగా విద్యార్థుల సంఖ్య ఒకటి నుంచి పది వరకు ఒక టీచరు 11 నుంచి 30 వరకు ఇద్దరు టీచర్లు 30 నుంచి 60 వరకు ముగ్గురు టీచర్లు 60 కంటే ఎక్కువ ఉంటే నాలుగు టీచర్లను ఉండే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మండల నాయకులు ప్రశాంత్ నర్సింలు మోడల్పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

## ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ.- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని,త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# రెండు పడక గదుల నిల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- వర్షాలు దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టాలి.
- పాఠశాలలు, గురుకుల పాఠశాలలో అవసరమైన మరమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.
- వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.





సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నిర్మిస్తున్న రెండు పడక గదులు ఇండ్లు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని గృహ నిర్మాణ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. కట్టుబడి పూర్తికావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. నారాయణఖేడ్ డివిజన్లోని జూకల్ శివారు గ్రామంలో పూర్తిగా వస్తున్న రెండు పడక గదుల ఇండ్లను, జహీరాబాద్ డివిజన్ హెూతి. కె, గ్రామంలోని రెండు పడక గదుల ఇండ్లు వేగవంతం చేయాలన్నారు. రెండు పడక గదుల పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి పంపించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ మేనేజర్ శ్రీనివాస రావు ను ఆదేశించారు . జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లన్నీ వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి బిల్డింగ్స్ లలో టాయిలెట్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు కు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా క్యాంటీన్లు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం, జిజిహెచ్, ఇంకా జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.మునిపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్ , ఎంపీడీవో కార్యాలయం, రైతు వేదికల వద్ద ఉపాధి హామీ పథకంలో , సిసి రోడ్లు నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ జగదీష్, జిల్లా గ్రామీణ భివృద్ధి అధికారిణి జ్యోతి, పి డి మెప్మా అధికారిణి గీత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

---

# బానిసత్వంగా ఉండొద్దనే దానికి నిదర్శనం వీరవనిత చాకలి ఐలమ్మ

## - టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : రనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బానిసత్వంగా ఉండొద్దనే దానికి నిదర్శనం వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు . 129 సంవత్సరాల క్రితమే బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నారీమని చాకలి ఐలమ్మ ,ఆమె పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం తనను నమ్మి తనతో వచ్చిన ప్రజల కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని , ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని, ఇప్పుడున్న ఆధునికరణలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి , వాటిపై పోరాటం చేయాలంటే చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని గొంతు విప్పి మాట్లాడాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈకార్యక్రమం లో జిల్లా రెవెన్యు అధికారి పద్మజ రాణి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీశ్ , రజక సంఘము అధ్యక్షులు నామాల నాగేశ్, తెలంగాణ బి.సి.సంగము వర్కింగ్ ప్రసిడెంట్ ప్రభు గౌడ్ ,యువజన సంఘాల అధ్యకుడు కూన వేణు గోపాల్, కల్లుగీత కార్మిక సంఘం జనరల్ సెక్రేటరీ రమేష్ గౌడ్ లింగ బలిజ సంఘం అధ్యకుడు పృధ్వీరాజ్,లింగ బలిజ సంఘం జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ పాటిల్, యస్ యస్.టి విజిలెన్స్ కమిటి సభ్యులు దుర్గప్రసాద్ , ప్రకాశ్ రాతోడ్ , సత్తయ్య , వెంకటేశము ,శివ, దత్తు, గణేష్, వివిద రజక సంఘ నాయకులు, శ్రీమతి కె.వి. అమర్ జ్యోతి, ఏ.బి.సి.డి.ఓ. శ్రీమతి భాగ్యలక్ష్మి, ఏ.బి.సి.డి.ఓ, వసతి గృహ సంక్షేమాధికారులు మరియు కార్యాలయ సిబ్బంది హాజరైనారు.


## కనీస వేతనం రూ .26 వేలు ఇవ్వాలని ఈనెల 28న చలో కలెక్టరేట్




సంగారెడ్డి,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) :చౌటకూర్ మండలంలోని సీబీఎల్ పరిశ్రమ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో జాత ప్రారంభిస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.భాగరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 1710 పరిశ్రమల్లో రెండు లక్షల మంది కార్మికులు ఉన్న ఇందులో 1,60,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అనేక పరిశ్రమల్లో కనీస వేతనాలు చట్టపరమైన సౌకర్యాలు అమలు కాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు పరిశ్రమలు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈనెల 28న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కలదని కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సురేష్ కార్మికులు ప్రభాకర్ బీరప్ప రమేష్ నరేష్ మహేష్ నరసిమ్ములు తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు

పుల్కల్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలను పుల్కల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆమె విగ్రహానికి పలు రకాల పూలతో అలంకరించి ముస్తాబు చేశారు దీంతో కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఆమెకు పూలమాలలు వేసి ఆమె జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐలమ్మ చేసిన పోరాటాల ఫలితంగా ఆనాడు నిజాం నిరంకుశ పాలనను ఎదిరించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల మండల నాయకులు రజక సంఘం నాయకులు వివిధ గ్రామాల ప్రజలు యువకులు హాజరయ్యారు.

---

## ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం నిర్లక్ష్యం

- వర్షాకాలం చివరి దశకు చేరుకున్న దృష్ట్యావెంటనే చేప పిల్లల పంపిణీ చేపట్టాలి
- మహాసభ రాష్ట్ర వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి



గజ్వేల్ రూరల్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) :ముదిరాజుల సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆరోపించారు.గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్నప్పటికీ చెరువులు,కుంటల్లో చేప పిల్లల విత్తనాలు వేయకపోవడంతో ముదిరాజులు, గంగపుత్రుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 26357 చిన్న నీటి వనరులు ఉండగా, గత ప్రభుత్వం రూ 100 కోట్లు కేటాయించి సకాలంలో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ల పేరిట నిర్లక్ష్యం చేయడంతో నేటి వరకు చేప పిల్లల పంపిణీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం గ్రామాల్లోని మత్స్యకార సొసైటీలకు భాగస్వామ్యం కల్పించి చేపల పెంపకం చేపట్టగా, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొన్నట్లు విమర్శించారు. గ్రామాల్లోని చెరువులు కుంటల్లో నీరు చేరిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, కాలం మరింత దాటితే చేపల పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపి ముదిరాజులు, గంగపుత్రులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. చేప విత్తనం కనీసం మూడు ఈ%శీ%చులకు తగ్గకుండా ఉండాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరి మత్స్యకారులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు నర్సింలు, భాస్కర్, మనోహర్, రమేష్, చంద్రం, సత్యనారాయణ, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పూలమాలయిసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి




సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : ఈరోజు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ఆక్సిజన్ పార్కు వద్ద ఉన్న విగ్రహం వద్ద పూలహారాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వృత్తి కోసం విముక్తి కోసం ప్రజా సమస్యల పైన పోరాట చేసిన యోధురాలు ఐలమ్మ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్ గణపతి పుప్పాల అశోక్ రాము సతీష్ సామాజిక కార్యకర్తలు కొట్టూరి నరసింహులు కారం ముంగి నరసింహులు సుధాకర్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ ఎం సిపిఐ జిల్లా నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## దుబ్బాకలో తీవ్ర ఉద్రిక్తత మధ్యలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి పంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.మంత్రి కొండా సురేఖ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.కాగా కార్యక్రమంలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. స్టేజిపైకి కాంగ్రెస్ నేత చెరుకు శ్రీనివాస్ రెడ్డి రావడంతో బిఆర్ ఎస్ పార్టీ, బీజేపీ నాయకులు నినాదాలు చేశారు.దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య తోపులాట జరిగింది.పోలీసులు జోక్యం చేసుకొని ఈరు పార్టీల నాయకులకు సద్ది చెప్పారు. అర్హులైన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ బక్కి వెంకటయ్య, దుబ్బాక మున్సిపల్ చెర్ పర్సన్ గన్నే వనిత భూమి రెడ్డి, కౌన్సిలర్ లు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం

### - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు.ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందని అన్నారు.కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి ,పట్నం మాణిక్యం, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, జి వీ శ్రీనివాస్ ,రాధాకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ ,రెడ్డి , ప్రేమనందం , చింటూ ,పరుశురాం , మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కర్దనూర్ గ్రామంలో సచితా హి సేవ ప్రోగ్రాం



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : కర్దనూర్ గ్రామంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే సచితాహి సేవ ప్రోగ్రాం తెల్లాపూర్ మున్సిపల్ నుండి రోజువారీగా ప్రతిరోజు ప్రతి వార్డు కార్యాలయాల వద్ద రోజుకో ప్రోగ్రాం చేయడం జరుగుతుంది నేడు కర్దనూరు గ్రామంలో కొత్తగా కలిసిన తెల్లాపూర్ మున్సిపాలిటీ నుండి కమిషనర్ మరియు ఆఫీస్ టీం కలిసి కార్దనూర్ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం విజయవంతం చేసిన కార్దనూరు మాజీ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ వడ్డే కుమార్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు కార్యదర్శి గారు స్కూల్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాలు ఆశ వర్కర్ అందరూకలిసి గురువారం సెప్టెంబర్ 26న స్కూల్లో కల్చరల్ ప్రోగ్రామ్ విజయవంతం చేశారు.

---

## విద్యుత్ సౌద ధర్నాకు బయలుదేరిన జేపీసీ నాయకులు



గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) :హైదరాబాదులో విద్యుత్ సౌధ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను క్రమ వర్గీకరణ చేయాలని విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాకు మర్కుక్ సెక్షన్ నుండి తరలి వెల్లిన జేఏసీ జిల్లా నాయకులు మరాఠి కృష్ణమూర్తి,మర్కుక్ సెక్షన్ అధ్యక్షులు కొంతం నరసింహులు,కార్యదర్శి పొట్టోళ్ల దాసు,బుచ్చిరెడ్డి తరలి వెళ్లారు.అనంతరం జేఏసీ నాయకులు మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ వేళ్ల తరబడి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరినీ వెంటనే విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కింది స్థాయిలో,సంస్థలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్లు,ఫీల్డ్ ఆర్టిజెన్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల పనిచేసి ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులందరినీ విద్య అర్హతను బట్టి డిప్లమా చేసినవారికి సబ్ ఇంజనీర్లుగా,ఐటిఐ చేసిన వారికి జేఎల్ఎంలు గా విద్య ఆర్హతలను బట్టి విద్యుత్ సంస్థలో క్రమబద్ధీకరించాలని కోరారు.గత ప్రభుత్వం ఎన్నోసార్లు అసెంబ్లీలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను విలీనం చేశామని క్రమబద్దీకరించామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారు.కానీ ఆర్టిజన్ అనే నామకరం చేసి అటు కాంట్రాక్టు ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా చేశారని అన్నారు.

---

## నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




నర్సాపూర్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్మన్ దుర్గాప్ప అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు. అధికారులు హాజరయ్యారు. మున్సిపాలిటీలో నెలకొన్నసమస్యలపై సమావేశం చర్చించారు. అడవి ప్రాంతంలో నిర్మిస్తున్న డంపు యాడ్ నిర్మాణ పనులు నిలిపివేయాలని తీర్మానించారు. మేకలు గొర్రెలమార్కెట్ ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు.

# మెదక్ మహా దేవాలయం 100 సంవత్సరాలు పూర్తి



మెదక్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) :మెదక్ మహా దేవాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగామెదక్ పట్టణంలోని గ్రోస్ స్వచ్ఛంద సంస్థ 32 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సంస్థ సెక్రటరీ జాయి మూర్రే మహాదేవాలయం యొక్క వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా పేదలకు నిత్యవసరాల సరుకులు పంపిణీ చేయడం జరిగింది ముఖ్య అతిథిగా పి . ప్రసన్న కుమార్ పాల్గొన్నారు చర్చి సెక్రటరీ శాంసన్ సందీప్ పాలిన్ జోయల్ సామ్ శ్రేష్ట చెర్రీ ఆనంద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

---

# పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది





మెదక్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : పదోన్నతి మరింత బాధ్యత పెరుగుతుందని మెదక్ జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతి పొందిన జిల్లా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ ని అభినందిస్తూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్ లో మరిన్ని పదోన్నతులు పొందుతూ పోలీస్ శాఖకు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. పదోన్నతులు పొందిన వివరాలు జె. వెంకట రాములు ఎఆర్ ఎస్ ఐ జె. లక్ష్మీ నారాయణ ఎఆర్ ఎస్ ఐ ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్. మహేందర్ సాయుధధల డీఎస్పీ రంగ నాయక్ ఆర్.ఐ శ్రీ.శైలేందర్ ఎఆర్ ఎస్ ఐలు భవానీ కుమార్ పాల్గొన్నారు.

---

# వన మహొత్సవంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలి





మెదక్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : వన మహొత్సవంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ వనమహొత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు.పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహొత్సవం అంటారని తెలిపారు. మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహొత్సవాన్ని చేపడతారన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ రావు నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి ఎంఎల్ సి శే రి సుభాష్ రెడ్డి ఎంఎల్ సి యాదవరెడ్డి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పలుగుగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు



జగదేవపూర్ రూరల్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) :గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన వంటేరు నరేందర్ రెడ్డిని గురువారం మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు వెంకటేష్,రామచంద్రం, ఎల్లేష్ ,నారాయణ, ఉప్పలయ్య , లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటూ పార్టీ అభివృద్ధి కి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తు అందరిలోనూ ఒకరిగా ఉంటూ సహాయ సహకారాలు అందజేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అండతో గజ్వేల్ మార్కెట్ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలుగుగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# 29న వీరశైవ లింగాయత్ మరియు వీరశైవ జంగమ మహేశ్వరుల పరిచయ వేదిక



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా వారి సౌజన్యము తో విశ్వలింగాయత్ మ్యారేజ్ బ్యూరో మలక్పేట్, హైదరాబాద్ వారు నిర్వహిస్తున్న వీరశైవ లింగాయత్ / జంగమ (మహేశ్వరులు) వివాహ పరిచయ వేదిక -సంగారెడ్డి ఆదివారం రోజు ఉదయం: 10 గంటల నుంచి 3:00 వరకు నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ అన్నారు.సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి వీరశైవ లింగాయతులు మరియు జంగమహేశ్వరలు ఈ గొప్ప అవకాశాన్ని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింహులు అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పట్లోల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ వధూవరులు ఒకే వేదిక మీద పరిచయం చేసుకునే గొప్ప పరిచయ వేదిక ఆదివారం జరగబోయే కార్యక్రమం కనుక వివాహ సంబంధాల కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి తల్లిదండ్రులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మంచి సంబంధాన్ని పెంచుకోగలరని అన్నారు. ఎడ్ల బజార్ వీరశైవ సమాజం అధ్యక్షులు గందిగే రాజు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వరులకు గొప్ప అవకాశం కనుక ఈ యొక్క పరిచయ వేదికను అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ అర్చక పురోహితులు జంగం మహేష్ స్వామి , జంగం మడివాళయ్య స్వామి , నాగభూషణం స్వామి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్, యువ నాయకుడు జయరాబాద్ తాలూకా యువ నాయకులు ప్రశాంత్ పాటిల్, రామోజీ నవీన్ మీడియా ఇంచార్జ్, అమ్రాది శేఖర్ పాటిల్, సంగమేశ్వర్, మల్లన్న, మల్లేశం, సమాజం సభ్యులు పాల్గొన్నారు.

---

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు



నారాయణఖేడ్,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : బాంచన్ నీ కాళ్లు మొక్కుతా జనం చేతనే బందుకు పట్టించి ఉద్యమం నడిపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మున్సిపల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి గురువారం రజక సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ అని అన్నారు, దున్నేవాడిదే భూమి సాగిన ఉద్యమంలో ఆమె ఒక నిప్పు రవ్వ, భూమి నాది పంట నాది మధ్యల నీ పెత్తనం ఏందిరా ఓ దొర ప్రశ్నించిన ఉక్కు మహిళని వారు కొనియాడారు, బాంచన్ నీ కాళ్లు మొక్కుతా జనం చేతనే బందుకు పట్టించి వారి చేత ఉద్యమం నడిపించిన వీర వనిత అని అన్నారు, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తాహిర్ , రజక సంఘం నాయకులు నర్సింలు, విట్టల్, వీరేష్, నాయకులు మూడ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ఎన్.శంకర్, మండల విద్యాధికారి




సదాశివపేట,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ కొత్త ఉన్నత పాఠశాల ప్రభుత్వ కొత్త ప్రాథమిక పాఠశాల (కోహీర్ బేస్) పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతి గదిలో గల విద్యార్థులను అన్ని విషయాల వారిగా పరిశీలించడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థులు వారికి కొన్ని సబ్జెక్ట్ లు బోధించడానికి ఉపాధ్యాయులు లేరని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. తదనంతరం ఇదే సమ్మేళనం లో గల ప్రభుత్వ కొత్త ఉన్నత పాఠశాల ప్రభుత్వ కొత్త ప్రాథమిక పాఠశాల (కోహీర్ బేస్) లలో మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది, మండలంలో గల ప్రతి పాఠశాలలో గల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, అబ్దుల్ ఖదీర్, సిఆర్పిలు రాజేశ్వర్,వీరమణీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# ఈనెల 27వ దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర సదస్సు



సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 27 ( మెతుకు సీమ ) : ఈనెల 27వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారత్ లో జరిగే దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని విడుదల చేస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, వెంకటేశ్వర్లు, పెరుమల్ల నరసింహులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.